జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 15 జనవరి 2026 పేజీలు : 14






2 లో..

## అల్వాలపురం వీధుల్లో పండుగ సందడి

### 400 కోట్ల తో మిర్యాలగూడ
# పట్టణం అభివృద్ధి

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, స్థలాలు
ఈ నెల 16 వరకు ధరఖాస్తు చేసుకోండి
- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, జనవరి 14,( ప్రజాజ్యోతి ):**

ఇచ్చిన మాట ప్రకారం మిరియాలు కూడా పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు 400 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ లో బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ జే శ్రీనివాస్, డి ఇ వెంకన్న లతో కలిసి సిసి రోడ్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణ అభివృద్ధి కోసం ఏర్పాటు అయిన ప్రత్యేక పథకం అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యూఐడిఎఫ్)ద్వారా 16.7 కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులలో...మిగతా 2లో



### సీఎం కప్ ద్వారా క్రీడా ప్రతిభను వెలికి తీసే
# అవకాశాలు

2 లో..

సీఎం కప్ టార్చ్ ర్యాలీని
జెండా ఊపి ప్రారంభం
సీఎం కప్ ద్వారా గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడా ప్రతిభను గుర్తించడం
జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

2



### రైతుల పంటల పండుగ
# సంక్రాంతి

భోగిమంటల్లో అందరి చెడు
ఆలోచనలు తొలగిపోవాలి
భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ
మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

## కోదాడలో కనుల పండువగా మకర జ్యోతి దర్శనం

**కోదాడ టౌన్, జనవరి 14 ( ప్రజా జ్యోతి):**

మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం కోదాడ పట్టణంలో అయ్యప్ప స్వామి మకర జ్యోతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.మణికంఠ పూజ స్టోర్స్, హరి హర పూజ స్టోర్స్ నిర్వాహకులు, అయ్యప్ప భక్తుడు మణి నాగేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మహా కర్పూర జ్యోతిని వెలిగించారు. శబరిమల వెళ్ళలేని భక్తుల కోసం పట్టణంలోనే మకర జ్యోతి దర్శన భాగ్యాన్ని కల్పించడంతో, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు.




# కుమ్మర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

10 లో..



# రంగుల ముగ్గులతో అల్వాలపురం వీధుల్లో పండుగ సందడి

**అల్వాలపురంలో ముగ్గుల సందడి**

**హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో సంప్రదాయాలకు చిరునవ్వులు**

**కోదాడ టౌన్, జనవరి 14 (ప్రజా జ్యోతి):**

కోదాడ మండల పరిధిలోని అల్వాలపురం గ్రామం బుధవారం పండుగ వాతావరణాన్ని తలపించింది. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు గ్రామాన్ని రంగుల కళావేదికగా మార్చాయి. ఇంటి ముందర వేసిన ముగ్గులు గ్రామ సంస్కృతి, మహిళల కళా నైపుణ్యానికి అద్దం పట్టాయి.పోటీలకు గ్రామ మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. రంగురంగుల ముగ్గులు, సంప్రదాయ ప్రతీకలు, ఆధ్యాత్మిక భావాలతో రూపొందించిన ఆకృతులు అందరి దృష్టిని ఆకర్షించాయి. గ్రామ వీధులన్నీ ఒక కళా గ్యాలరీని తలపించాయి.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ, జోగిని మాత కళా స్వామి ముఖ్య అతిథులుగా హాజరై, ముగ్గుల పోటీలను పరిశీలించి మొదటి బహుమతి మద్దెల పూజిత, రెండవ బహుమతి మద్దెల శ్రీలక్ష్మి, మూడోవ పోతురాజు గౌతమి లకు బహుమతులు బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గ్రామీణ సంప్రదాయాలను కాపాడే ఇలాంటి కార్యక్రమాలు యువత చేతిలోనే సాధ్యమవుతాయి. హనుమాన్ యూత్ చేపట్టిన ఈ ప్రయత్నం అభినందనీయం" అని ప్రశంసించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. మహిళల ముఖాల్లో కనిపించిన ఆనందం ఈ కార్యక్రమానికి అద్దం పట్టింది.గ్రామంలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంచుతూ, ఐక్యతను చాటేలా నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలు అల్వాలపురం గ్రామస్తులకు మరపురాని అనుభూతిని మిగిల్చాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతుల పంటల పండుగ సంక్రాంతి

# భోగిమంటల్లో అందరి చెడు ఆలోచనలు తొలగిపోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 14(ప్రజాజ్యోతి)**

:రైతుల పంటల పండుగ సంక్రాంతి అని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.బుధవారం భోగి పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో జరిగిన భోగి మంటల వేడుకల్లో పాల్గొని అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.45వ వార్డు విద్యా నగర్ చౌరస్తాలో మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంల,30వ వార్డులో నాయకులు గాలి సాయి కుమార్ ఆధ్వర్యంలో,9వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంగులతో చిన్నారులు, ముగ్గులతో మహిళలు మురిసే పండుగ సంక్రాంతి అని అన్నారు.భోగిమంటల్లో అందరి చెడు ఆలోచనలు తొలగిపోవాలని అన్నారు.సిరి సంపదలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.చిన్నారులు తగు



జాగ్రత్తలు పాటిస్తూ పతంగులు ఎగురవేయాలన్నారు.ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అ ధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు,పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# 400 కోట్ల తో మిర్యాలగూడ పట్టణం అభివృద్ధి

**అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, స్థలాలు**

**ఈ నెల 16 వరకు ధరఖాస్తు చేసుకోండి**

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా పనులు ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు, ఫ్లాట్ల కోసం దరఖాస్తు పత్రాలను విడుదల చేశారు. మాజీ కౌన్సిలర్ కొంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మిర్యాలగూడ పట్టణంలో సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే దుకు వివిధ పథకాల రూపంలో ఇప్పటివరకు 400 కోట్ల రూపాయల నిధులను తీసుకురావడం



జరిగిందన్నారు.ఆ నిధుల తో గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం మరమ్మత్తు పనులు, కొత్తగా మంచినీటి పైపులైను ఏర్పాటు, మంచినీటి ట్యాంక్ ల నిర్మాణం, పార్కుల సుందరీకరణ, ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్, మరియు జూనియర్ కళాశాలలో వాకర్స్ కోసం ప్రత్యేక వాకింగ్ ట్రాక్ నిర్మాణం, టాకా రోడ్డు విస్తీర్ణం పనులు, సీసీ రోడ్ల



నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు,ఫ్లాట్ల కోసం దరఖాస్తు పత్రాలు విడుదల : పట్టణంలో సొంత ఇల్లు లేక బాధపడుతున్న నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత 30 సంవత్సరాలుగా ఇరుకు గదుల్లో మగ్గిపోతున్న ప్రజల పరిస్థితిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు,ఫ్లాట్లు అందించేలా మంత్రి సమ్మతి తెలిపాడని అన్నారు. సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు, స్థలం లేని వారికి ప్రభుత్వ స్థలం ఇవ్వడం తోపాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఇందుకోసం అవసరమైన దరఖాస్తు ఫారాలను సబ్ కలెక్టర్, కమిషనర్లతో కలిసి విడుదల చేశారు. అర్హులైన వారు జనవరి 16వ తేదీ వరకు దరఖాస్తు ఫారాలు నింపి సబ్ కలెక్టర్, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో అందజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలు, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, సలీం, ఆరిఫ్, హజారుద్దీన్,దైదా కాశయ్య, గూడపూరి శ్రీనివాస్, ఉబ్బపల్లి కాశయ్య, చిన్నపంగు శ్రవణ్, మంద సైదులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ ద్వారా క్రీడా ప్రతిభను వెలికి తీసే అవకాశాలు

**సీఎం కప్ టార్చ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభం**

**సీఎం కప్ ద్వారా గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడా ప్రతిభను గుర్తించడం**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ జనవరి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడా ప్రతిభను వెలికి తీసే అవకాశాలు కలుగుతున్నాయని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నల్గొండ కేంద్రంలో గడియారం సెంటర్లో సీఎం కప్ టార్చ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 17 నుండి సీఎం కప్ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ముఖ్య ఉద్దేశం గ్రామస్థాయి నుంచి ప్రపంచ స్థాయికి నేటి అథ్లెట్స్ ని తయారు చేయడం సంకల్పంతో ప్రారంభించామని, గ్రామ, మండల, జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిల క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎంఈఓలు పీఈటీలతో కోరారు.ఈ పోటీలలో అందరినీ భాగస్వాములు చేసి మెరుగైన అథ్లెట్స్ ను నల్గొండ జిల్లాకు సిద్ధం చేయాలని కోరారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెరుగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ను విస్తృతంగా నిర్వహిస్తోందని, ప్రతి ఒక్కరూ ఇందులో ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విజయం, పరాజయం కంటే పాల్గొనడమే ముఖ్యమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు, సామాజిక బాధ్యత పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి రమేష్, ఎస్బిఐ మల్లారెడ్డి,జిల్లా గ్రంథలయ చైర్మన్ హాఫీజా?న్, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజ్ సీఈవో గోనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

**- పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ**



**భూదాన్ పోచంపల్లి, జనవరి 14 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దంతూరు గ్రామంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ మాట్లాడుతూ, ఎంజిఎన్ఆర్ఈజీఎస్‌ను రద్దు చేసి తీసుకువచ్చిన ఈ పథకం వల్ల వ్యవసాయ కూలీలు, రైతాంగం తీవ్ర నష్టాలు ఎదుర్కొంటారని, వలసలు మళ్లీ పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు పోతగల్ల నర్సింహా, కొత్త బాబు యాదవ్, పందుల సత్తయ్య, గంగదారి రాములు, కొత్త సత్తయ్య, గోదాసు యాదయ్య, కమ్మలపల్లి బుచ్చయ్య, గంగదారి లింగుస్వామి, పాక నర్సింహా, ఉడుతల భూలక్ష్మి పాల్గొన్నారు.

# శివాలయంలో భోగి మంటలు

**చీకటిని దహించి కొత్త ఆశలకు దారి**

**గ్రామ పురోహితుడు కొంపల్లి కృష్ణశాస్త్రి**

**గరిడేపల్లి,జనవరి 13(ప్రజా జ్యోతి):**

భోగి మంటలు చీకటిని దహించి,కొత్త ఆశలతో సువర్ణ భవిష్యత్తుకు తలపడే సంకేతం అని గ్రామ పురోహితుడు కొంపల్లి కృష్ణశాస్త్రి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి శివాలయం ప్రాంగణంలో ఉదయం నుండి రంగులతీయన భోగి మంటలు వెలిగించబడ్డాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి పండుగ పాతది వెలిగించి కొత్త ఆశకు స్వాగతం పలుకుతుంది అని అన్నారు.పండుగ ముందు రోజు నుండి ప్రాంతీయ ప్రజలు పాత వస్తువులు,పాత దుస్తులు,ఉప యోగ రహిత సామాన్లను మంటల లో వేసి,కొత్త ఆశలతో ఉత్సవాన్ని ప్రారంభించారు.ఈ సాంప్రదాయా న్ని ఉత్సాహంగా పాటిస్తూ పండుగ సందర్భంగా శివాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డా యి అని తెలిపారు భక్తులు మంటల చుట్టూ చేరి దేవుని ఆశీస్సులు తీసుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.స్థాని కులు భోగి మంటలు పాత ఆలోచ నలు,పాత వాదనలు,పాత సమస్యలను దూరం చేయడమే కాకుండా,కొత్త




ఉత్సాహాన్ని, సానుకూలతను కలిగించే చిహ్నం గా భావిస్తున్నారనీ అన్నారు. ప్రాంతీయ పర్యావరణ అధికారు లు ప్లాస్టిక్,టైర్లు వంటివి మంటల్లో కాల్చకుండా,మానవ ఆరోగ్యానికి హానికరమయ్యే ధూమ్రవాయువు నివారించేందుకు హితవు సూచనలు ఇచ్చారు.ప్రజల్లో ఈ సాంప్రదాయానికి ప్రతీకాత్మకమైన ఆనందం మరియు ఉత్సాహం కనిపించింది.స్థానిక వ్యాపారు లు,విందుల నిర్వాహకులు కూడా భోగి ఉత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భోగి పండుగ సంబరాలు పాతది వదిలి కొత్త ఆశకు స్వాగతం చెప్పే ఆత్మీయ సందేశంతో ముగిసాయి.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు**

**తుంగతుర్తి, జనవరి 14,(ప్రజా జ్యోతి):**



తుంగతుర్తి మండల ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. భోగభాగ్యాలు అందించేది భోగి పండుగని, రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దమని, మండల రైతుల జీవితాల్లో సంక్రాంతి పండుగ కొత్త కాంతులు నింపాలని, ఆయురారోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్టు గుడిపాటి సైదులు ఆకాంక్షించారు.

# భోగి సంబరాల్లో ఆడపడుచుల ముగ్గుల సందడి

**గ్రామ గ్రామాన భోగి వేడుకలు.. ముగ్గుల పోటీలతో కళ కళ**

**నూతన సర్పంచుల చేరువతో భోగి పండుగకు గ్రామీణ శోభ**



**తుంగతుర్తి, జనవరి 14,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో భోగి పండుగను పురస్కరించుకొని నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆడపడుచుల కోసం ముగ్గుల పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు.



గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు గ్రామ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి సంప్రదాయ పండుగలు ఐక్యతను పెంపొందిస్తాయని, మహిళల ప్రతిభకు వేదికగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ప్రజాపాలనలో ప్రతి వర్గానికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ సంప్రదాయాలు పండుగల నిర్వహణతో ప్రజలకు మరింత చేరువయ్యేలా పాలన సాగిస్తామని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భోగి మంటల్లో నల్ల చట్టాల ప్రతులు దహనం

**నాంపల్లి,జనవరి,14(ప్రజా జ్యోతి)**

:కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన కార్మిక, కర్షక, వ్యవసాయ చట్టాలు నష్టం చేసే విధంగా పార్లమెంటు సమావేశాల్లో నల్ల చట్టాలను తీసుకురావడం నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో సీఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భోగిమంటల్లో నల్ల చట్టాల ప్రతులను వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా



ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఈ నల్ల చట్టాలు కార్మికులకు, రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని మండిపడ్డారు. కార్మిక హక్కులను కాలరాసే ఈ చట్టాలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2005లో యూపీఏ వన్ గవర్నమెంట్ లో 64 మంది వామపక్ష ఎంపీల పోరాటం ఫలితంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం వచ్చిందని ,ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం వి బి రామ్ జి నూతన చట్టం తెచ్చి వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా, వలసలు వెళ్లే విధంగా చట్టం రూపొందించారని, ప్రభుత్వం సహజ వనరుల ప్రైవేటుకరణ ఆపాలని ,కార్మికుల కనీస వేతనం 26వేలు అమలుపరచాలని, లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, సమ్మె హక్కు పోరాడే హక్కును , ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకోవడం కోసం జరిగె ఉద్యమంలో ప్రజలంతా చదువుకోవాలి. ఈ కార్యక్రమంలో సీఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు కామనబోయిన ఈశ్వరయ్య, కోమల్ల వెంకటయ్య, శంకర్ లక్ష్మయ్య, సైదులు, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## అల్లందేవి చెరువులో పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఈఎల్వి భాస్కర్





**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 14, (ప్రజాజ్యోతి) : ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు దిండ్ల భాస్కర్ అల్లందేవి చెరువు గ్రామానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికల సమయంలో భాస్కర్ హామీ ఇచ్చాడు. ఆ హామీని బుధవారం భాస్కర్ నిలబెట్టుకున్నారు. నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సురవి సౌజన్య రాజు గౌడ్ మాట్లాడుతూ ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ చెప్పినట్లుగానే పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశాడని, విద్యార్థులను పాఠశాలకు పంపించే బాధ్యతను తాము తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ కు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, ఎంఈఓ శ్రీనివాసులు, చిమిర్యాల, లింగం వారి గూడెం, కంకణాలగూడెం సర్పంచులు ఉప్పల రమేష్ గౌడ్, కత్తుల వాసు, పాలెం వీరేష్ గౌడ్, ఉప సర్పంచ్ కవితా స్వామి యాదవ్, వార్డు సభ్యులు వంటల సువర్ణ గణేష్, సుర్వి కృష్ణవేణి నరేష్, సుర్వి వినోద్ కుమార్, అంతటి శివశంకర్, వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గోదా రంగనాయక కళ్యాణం



**గుండాల, జనవరి 14 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం ముగింపు, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీ రంగనాయక స్వామి గోదాదేవి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య భార్గవి దంపతులు, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, ఏలేటి మధుసూదన్ రెడ్డి దంపతులు కళ్యాణ మండపంలో కూర్చొని స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాస్ శర్మ, అనిల్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, పులిహోర వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిల్వోజు లింగమూర్తి, మల్లేష్, సూదగాని రామచంద్రయ్య గౌడ్, ఆవుల సురేందర్, బాల లింగం, సాయి తేజ, వెంపటి శ్రీనివాస్, సురేష్, పింగళి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం: జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి

నిడమనూరు,జనవరి14(ప్రజాజ్యోతి): పేద విద్యార్థుల చదువు కోసం అమ్మా నాన్న ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. మంగళవారం రాత్రి నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారుల చదువు, బడుగు బలహీన వర్గాల, అగ్రకులంలోని నిరుపేద లైన వారికి ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువుతున్న మొత్తం 69 మంది విద్యార్థులకు రూ.6,90వేలు దాతల సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ గ్రామంలో విద్య వైద్యం కోసం విశేషంగా కృషి చేయడం పలువురికి ఆదర్శం అన్నారు. అదేవిధంగా ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ మాట్లాడుతూ 2024 నుంచి గ్రామంలో ఫౌండేషన్ విద్య, వైద్యం, చలివేంద్రం, చిన్నారులకు క్రీడా మైదానం, జిమ్ ఏర్పాటు చేసిందన్నారు. గత సంవత్సరం ఒంటరి మహిళల విద్యార్థుల చదువు కోసం 20 మందికి ఇవ్వగా నేడు వారితో పాటు నిరుపేద విద్యార్థులందరికీ దాతల సహకారంతో 69 మంది అందజేశామన్నారు. భవిష్యత్తులో 60 శాతం మార్కులతో పాసైన ప్రతి విద్యార్థికి అందజేస్తామన్నారు. మంచి పని కోసం సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థుల చదువు కోసం సహాయం అందజేశారు. సేవలందిస్తున్న చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, కుక్కడపు రమేష్, పాంపాటి యాదగిరి, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఆకారపు నరేష్, సుధేశ్వరరావు, గోపాల్ రావు, అమృత ప్రసాద్ , ప్రవీణ్ వార్డు మెంబర్లు బండారు రామయ్య, మరియమ్మ , ఉష, శివ పార్వతి, మణెమ్మ, యువకులు బొంగరాల శ్రీనివాస్, మధు, ఎడవల్లి రాంబాబు, పెద్ద సత్యనారాయణ, శ్రీనివాసరావు,చిన్న సత్యనారాయణ, రాంబాబు,కుమార్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు2



## సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతి ప్రధానం





**గుండాల, జనవరి 14 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో గుంటిపల్లి కుమారస్వామి సహకారంతో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను స్వయంగా తిలకించారు. గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి విజేతకు రూ.1500,రెండో విజేతకు రూ.1000,మూడో విజేతకు రూ.500 నగదును సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను, ఉపసర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను మాట్లాడుతూ,సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళా సోదరీమణులకు,గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.శరత్ బాబు,ఎస్.నరసింహ,పేరపు నాగరాజు, కోల శ్రీకాంత్, మహేష్ నరేముల బాలస్వామి, కురిమిళ్ళ నవీన్‌తో పాటు గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## భోగి పండుగ వేళ మెహర్‌నగర్‌లో ముగ్గుల సందడి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 14 (ప్రజాజ్యోతి)**

మండలంలోని మెహర్‌నగర్ గ్రామంలో భోగి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి రూ.3016, ద్వితీయ బహుమతి రూ.2516, తృతీయ బహుమతి రూ.2016, చతుర్థ బహుమతి రూ.1516, పంచమ బహుమతి రూ.1016 నగదు బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ శాంతి సౌఖ్యాలతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేసారం పూజిత సంపత్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ సెక్రటరీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# చలో భువనగిరి సభను విజయవంతం చేయాలి

**జన కళ్యాణ్ క్యారీ దివాస్ సభకు పిలుపు -- బీఎస్పీ**

**గుండాల, జనవరి14 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న "చలో భువనగిరి జన కళ్యాణ్ క్యారీ దివాసు బహిరంగ సభను అత్యంత విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం శ్రీకాంత్ పిలుపునిచ్చారు.



బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెంజి కుమారి మాయావతి 70వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు,ఎస్సీలు, ఎస్టీలు, మత మైనార్టీలపై జరుగుతున్న అన్యాయాలు,దాడులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఈ సభను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

**పటేల్ గూడెం గ్రామ సర్పంచ్ కుమారస్వామి**



**ఆలేరు జనవరి 14 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ గ్యార కుమారస్వామి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తి గల యువకులు అందరూ పాల్గొని ఆటలు ఆడాలన్నారు. యువకులు విద్యతోపాటు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బయన్న, మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాంగిర్, వార్డు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ముగ్గుల పోటీలు

**హాలియా,జనవరి14(ప్రజా జ్యోతి)**

తెలుగు సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా హాలియా పట్టణంలో సికే యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముగ్గుల పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి హాజరై మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే మహిళల పండుగానే భావిస్తారని సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు ప్రతీక అని గుర్తు చేశారు. హాలియా పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కె.వి.రామారావు, మాజీ కౌన్సిలర్లు వర వెంకటరెడ్డి, అన్నేపాక శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, బొంగరాల యేసు రాజు,బద్దెపాక ప్రసాద్,నల్ల బాలు,సీకే యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

## డి రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి




**మునగాల జనవరి 14 ప్రజా జ్యోతి**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డి రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వి బి జి రాంజీ, విద్యుత్, విత్తన చట్టం, లేబర్ కోడ్ జివో పత్రాలను భోగి పండుగ సందర్భంగా భోగి మంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల పాటు పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా విభజించిందన్నారు. మోడీ ప్రభుత్వం ఒకపక్క ప్రజా సంక్షేమం అంటూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారు. 2005 విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ, అదానీలకు దోచి పెడుతుందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి పేదల నోట్లో మట్టి కొట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలు తప్పి కొట్టాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు డి సైదా, పొన్నం బ్రహ్మం, బూరగొమ్ముల కోటయ్య, కిట్టయ్య, అనిల్, వనజ, పూజ, గంగా, యమున, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కోటిరెడ్డి.!

**- కోటేష్ చికిత్సకు రూ.54 వేలు ఆర్థిక సాయం**

**హాలియా,జనవరి14(ప్రజా జ్యోతి)**



గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తికి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఉడుతూరు సందీప్ రెడ్డి రూ.54 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ మేరకు బుధవారం కొత్తపల్లి గ్రామంలో గుండె జబ్బు బాధితుడు తుమ్మ కోటేష్ కు ఎన్నారై సందీప్ రెడ్డి తరఫున తండ్రి ఉడుతూరు కోటిరెడ్డి రూ.54 వేల రూపాయల చెక్కును అందజేశారు.కోటేష్ గత కొన్ని నెలలుగా గుండె జబ్బు బారినపడి అస్వస్థకు గురయ్యారు.ఎన్ఆర్ఐ సందీప్ రెడ్డి గ్రామంలో బాధితుడు కొటేష్ ను గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలోకలిసిన సమయంలో ఆర్థిక సహాయంతో ఆదుకుంటానని హామీ ఇచ్చారు.నెలరోజుల సమయంలోనే ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా బాధితుడు కోటేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన తనకు గుండె జబ్బు ఆపరేషన్ కోసం దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రఘుపతి రెడ్డి,ఉడుతూరు భాస్కర్ రెడ్డి,రామాంజీ రెడ్డి,చెన్ను వెంకట్ రెడ్డి,గోవిందరెడ్డి,సురేష్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారిదిగా ఉండాలి .

## గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ.

**నడిగూడెం,జనవరి 14, ప్రజా జ్యోతి:**

ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిగా నిలవాలని కరివిరాల గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మన్నారు. బుధవారం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. నిజాలను నిర్భయంగా నిరూపిస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాధరణ ఉంటుందన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి అధికారులను ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజా ఆదరణ మరింతగా పొందాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాతకోట్ల రవి, గార్లపాటి మహేష్ రెడ్డి, సోమ గాని శేఖర్, నవీన్ రెడ్డి, నక్క చంద్రశేఖర్, మిడిదొడ్డి శ్రీనివాస్, షేక్ మస్తాన్, జానీ పాషా , మండవ సైదులు, మహేష్, విజయ్, రమేష్, మరియా పాలకవర్గ సభ్యులతోపాటు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# చెన్న కేశవపురం గ్రామ పెరిక సంఘం అధ్యక్షుడుగా మేకల గోవర్ధన్.

**నడిగూడెం, జనవరి 14, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండలం చెన్న కేశవపురం గ్రామం పెరిక సంఘం నూతన కమిటీని బుధవారం గ్రామంలోని మేకల కృష్ణమూర్తి మామిడి తోటలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. గ్రామ పెరిక సంఘం అధ్యక్షుడుగా మేకల గోవర్ధన్ ను కుల సభ్యుల తీర్మానం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మేకల రమేష్, గౌరవ సలహాదారులుగా మేకల యల్లయ్య, మేకల కృష్ణయ్య, దేవరగట్ల వెంకటేశ్వర్లు, మేకల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా దేవరగట్ల వీర శేఖర్, కోశాధికారిగా మేకల చిన్న లక్ష్మయ్య, కార్యదర్శులుగా మేకల వెంకటేశ్వర్లు, బాదే వంశీ, గొల్ల సైదులు, దేవరగట్ల సతీష్, కందిబండ నరసింహారావు, మేకల రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సముద్రాల రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదర భావంతో ఐక్యంగా ఉండి నూతన కమిటీని ఎన్నుకోవడం అభినందనీయం అన్నారు. చెన్న కేశవపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ప్రతి ఒక్క గ్రామంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామంలో



మొదటి నూతన కార్యవర్గం ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ నూతన అధ్యక్షులు మేకల గోవర్ధన్ మాట్లాడుతూ బేషాజాలకు పోకుండా ఐక్యంగా ఉండి కులాన్ని మరింత బలపరచుకుందామని అన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు అయిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు తక్షణమే వచ్చి కార్యవర్గాన్ని అభినందించడం హర్షణీయం అన్నారు. అనంతరం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సముద్రాల రాంబాబు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట పట్టణ అధ్యక్షుడు పత్తిపాక వేణుదర్, సహాధ్యక్షుడు యర్రంశెట్టి రామలింగయ్య, సంయుక్త కార్యదర్శి నట్టే కిరణ్ కుమార్, కుల పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రముఖులకు సన్మానం



**ఆలేరు జనవరి 14 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ ను మాటూరు గ్రామ సర్పంచ్ జనే సిద్దులను పెద్ద బావి గ్రామ సర్పంచ్ రజిత శ్రీరాములు కు క్రీడాకారులు నూతనంగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం షీల్డ్ బహుకరించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మల్లేష్, ఉప సర్పంచ్ రాములు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు గణేష్, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

# చింతా నాగమణి మృతి బాధాకరం.

## ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ గోసుల రాజేష్.



**నడిగూడెం, జనవరి 14, ప్రజా జ్యోతి:**

చింతా నాగమణి మృతి బాధాకరమని కేశవాపురం గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ అన్నారు.మండలంలోని చెన్న కేశవాపురం గ్రామానికి చెందిన చింత నాగమణి బుధవారం మృతి చెందగా పార్థివ దేహం పైపూలమాలవేసినివాళులర్పించారు .వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల నగదునుఅందజేశారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కటికల పుల్లయ్య ,మాజీ ఉపసర్పంచ్ అనంతుల ఉపేందర్ ,శివరాత్రి వీరబాబు,పప్పుల ఉపేందర్,కలకొండ మనోజ్,దున్న భద్రయ్య,దున్న విజయ్, పచ్చిగోళ్ళ శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో 18 నుంచి నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలు

## ప్రధానమంత్రి సంసాద్ క్రీడా మహోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ




నాంపల్లి, జనవరి,14(ప్రజా జ్యోతి):మండల బీజేపీ అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్రధానమంత్రి సంసాద్ క్రీడా మహోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారుల నుంచి కబడ్డీ టీంలను నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి మునుగోడు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నాంపల్లి వ్యవసాయ మార్కెట్ లో జరుగుతాయని, యువకులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 17సాయంత్రం 5 గంటల వరకు టీంలు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి పొలాగోని శ్రీకాంత్, పంగ ఈశ్వర్, కామిశెట్టి శ్రీను, మరుపాకుల శివ,వల్లపు కోటేష్, నాంపల్లి శివ, పొలగోని నాగరాజు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణమహోత్సవం

**హాలియా,జనవరి14(ప్రజా జ్యోతి)**

మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించినట్లు అర్చకులు రాఘవాచార్యులు తెలిపారు. నెలరోజులపాటు నిర్వహించిన ధనుర్మాసోత్సవాలు భోగి పండుగ తో ముగియనుండంతో కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.ధనుర్మాస మహోత్సవం పురస్కరించుకొని ఉదయం విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యహవాచనం, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కీసరి యుగంధర్ రెడ్డి,రామ్ రెడ్డి,నల్లబోతు కొండల్, వెంకటయ్య,చాపల వెంకన్న, కరుణాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తండాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## మంగళ దుబ్బ తండా నూతన పంచాయతీ, కార్యాలయం ప్రారంభం





**మిర్యాలగూడ, జనవరి 14,( ప్రజాజ్యోతి ):**

గిరిజన తండాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని మంగళ దుబ్బ తండాలో కొత్తగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం అనేక రకాల పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంగతాయారు,సర్పంచ్ ధీరావత్ మధుమతి మున్నా నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, ఆడోతు సైదా నాయక్, మాజీ ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ, మాజీ సర్పంచ్ చల్ల అంజిరెడ్డి, సర్పంచ్ ధనావత్ సిద్దు నాయక్, నాగు నాయక్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడా రంగంలో రాణించాలి: సర్పంచ్

నాంపల్లి, జనవరి, 14 (ప్రజా జ్యోతి): యువకులు క్రీడా రంగంలో రాణించాలని వడ్డేపల్లి సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు అన్నారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల ఆట స్థలం నందు సంక్రాంతి పండుగ సందర్భంగా వారు క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు క్రీడారంగంలో తగిన అవకాశాలను కల్పించేందుకు కృషి



చేయాలన్నారు. గ్రామస్థాయి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే విధంగా చూస్తామన్నారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. విద్య, వైద్యం, క్రీడలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ బుషిపాక యాదయ్య, బచ్చునబోయిన కృష్ణ ,పచ్చిపాల నరసింహ, వట్టికోటి చంద్రమౌళి, ఫీల్డ్ అసిస్టెంట్ బుషిపాక నగేష్, జల్లెల్ల వెంకటయ్య, ఏకుల రమేష్, గొల్లబోయిన బిక్షం, నల్లవెల్లి సుందర్, పాస్టర్ రాజు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు, ఐదు మేకల మృతి

**తుంగతుర్తి, జనవరి 14,(ప్రజా జ్యోతి):**



అతివేగంగా నిర్లక్ష్యంగా కారు నడపడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో పాటు ఐదు మేకలు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన విరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కంచం వీరన్న వ్యవసాయ క్షేత్రానికి మేకలను తోలుకొని వెళ్తున్నాడు అదే సమయంలో వరంగల్ నుండి మద్దిరాల మీదుగా హైదరాబాదుకు వెళుతున్న జస్వాల్ నిశాన్ అతివేగంగా కారు నడుపుకుంటూ వచ్చి కొత్తగూడెం టోల్ గేట్ సమీపంలో మేకలను ఢీకొట్టడంతో ఐదు మేకలు మృతిచెందగా మూడు మేకలకు గాయాలయ్యాయి వీరన్న కు కాలు , చెయ్యి విరిగాయి తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో వైద్యుల సలహా మేరకు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. స్టేషన్ హౌస్ మాస్టర్ సుధాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# మొదటి తరం కమ్యూనిస్టు నాయకుడు కీసరి రామచంద్రారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 14, (ప్రజాజ్యోతి) : మొదటి తరం కమ్యూనిస్టు నాయకుడు కీసరి రామచంద్రారెడ్డి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటూజు శ్రీనివాసచారి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం సేని గూడెం గ్రామంలో దిగవంగత సర్పంచ్ కమ్యూనిస్టు యోధుడు కేసరి రామచంద్రారెడ్డి 9వ వర్ధంతి ని నిర్వహించారు. ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ గ్రామానికి మొదటి సర్పంచిగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడు అన్నారు. పేదల కోసం అనేక ఉద్యమాలను నిర్వహించాడన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి గుంటూజు సుదర్శన చారి, నాయకులు కద్దాల భిక్షం, ఈద మల్లయ్య ,కీసరి పర్వత రెడ్డి, కొండపర్తి శ్రీనివాస్, సురకంటి సత్తిరెడ్డి, రాచకొండ రాములు, ముడుపు సత్తిరెడ్డి, రాఘవరెడ్డి, సింగం నరసింహ, లాలయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బండ కొత్తపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## యువతలో క్రీడా స్ఫూర్తి నింపిన బండ కొత్తపల్లి క్రికెట్ పోటీలు

**గుండాల, జనవరి 14 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ వద్ద క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన. గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ ఈ క్రీడా పోటీలను ప్రారంభించి, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ పోటీలతో పాటు సంక్రాంతి రోజున కబడ్డీ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు బొబ్బల సోమిరెడ్డి, బండ సునీల్ రెడ్డి, కొమ్మారెడ్డి జైపాల్ రెడ్డి, కొమ్మారెడ్డి





గోపాల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే క్రీడాకారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**మునగాల జనవరి 14 ప్రజా జ్యోతి**

మునగాల: మండల పరిధిలోనికలకోవ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది, గ్రామీణ ప్రజల సాంప్రదాయ సంస్కృతి,మహిళల కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి పాల్గొని మాట్లాడుతూ, ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గ్రామీణ మహిళలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సామాజిక చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు గారు మాట్లాడుతూ, పండుగలు కేవలం ఆచారాలకు పరిమితం కాకుండా ప్రజల ఐక్యతను, సమానత్వాన్ని పెంపొందించే వేదికలుగా మారాలని అన్నారు,ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే పార్టీగా సీపీఐ(ఎం) ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ముగ్గుల పోటీల్లో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు,ఈ కార్యక్రమం గ్రామ ప్రజల మద్దతుతో విజయవంతంగా ముగిసింది.

సీపీఐ(ఎం) పార్టీ ప్రజా సంస్కృతిని,ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లే దిశగా చేస్తున్న ప్రయత్నాలకు ఈ కార్యక్రమం మరో ఉదాహరణగా నిలిచింది,కలకోవ ఉద్యోగ సంఘం అధ్యక్షులు అనంతు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి బుర్రి ప్రవీణ్,కోశాధికారి,చిర్ర రాజు, గౌరవ సలహాదారులు, బుగ్గారపు రామ్మూర్తి, గౌరవ అధ్యక్షులు బుర్రి శ్రీనివాసరావు,పనస ఆదినారాయణ,గ్రామానికి సంబంధించిన ఉద్యోగులు ప్రజాసంఘాల నాయకులు మండవ చంద్రయ్య, సామాజిక కార్యకర్తలు పాత్రికేయ మిత్రుడు గ్రామస్తులు 1142 ముగ్గులు మహిళలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామశాఖకార్యదర్శి సురభి వెంకటనారాయణ,శాఖ కార్యదర్శిలు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు 1వ శాఖ మండవ శ్రీనివాస్, 2వశాఖ కాసాని ముత్తయ్య, 3వశాఖ పడిసిరి నరసింహారావు, సిపిఎం పార్టీ మహిళా సంఘంనాయకురాలు కుంభజడ వెంకటకోటమ్మ, పాతకోట్ల లింగయ్య పాల్గొన్నారు.



# ఏఎస్ రావు సైన్స్ టాలెంట్ టెస్టులో జయ విద్యార్థుల ప్రతిభ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 14(ప్రజాజ్యోతి):ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏఎస్ రావు 35వ సైన్స్ టాలెంట్ సెర్చ్ టెస్టు ఫైనల్ లెవెల్ లో తమ పాఠశాల విద్యార్థులు 9వ,10వ తరగతి కేటగిరీలలో మొదటి ర్యాంక్ సాధించడంతో పాటు 14 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ ఒలింపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.బుధవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనల్ లెవెల్ లో 10వ తరగతి నుండి వైష్ణవి, 9వ తరగతి నుండి వై.వీక్షణ 100 పర్సంటైల్ సాధించి మొదటి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.9వ తరగతిలో 21 ర్యాంకులు ప్రకటించగా అందులో ఆరుగురు జయ స్కూల్ విద్యార్థులు, 10వ తరగతిలో 20 ర్యాంకులు ప్రకటించగా 8మంది జయ స్కూల్ విద్యార్థులు ర్యాంకులు సాధించారని అన్నారు. 9వ తరగతిలో రాష్ట్రస్థాయిలో వీక్షణ 1వ ర్యాంక్, వి.జయసూర్య 9వ ర్యాంక్, బి.సాయిచరణ్ 12వ ర్యాంక్, పి.వైశాలి 12వ ర్యాంక్, ఏ.లిఖిత రేణు 17వ ర్యాంక్, వి.గౌతమ్ 19వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.10వ తరగతి నుండి రాష్ట్రస్థాయిలో వి.వైష్ణవి 1వ ర్యాంక్, డి.రిత్విక 6వ ర్యాంక్, ఆర్.రోమ్యానంద్ 10వ ర్యాంక్, కె.దేవిప్రియ 12వ ర్యాంక్, సిహెచ్.నందవర్ధన్ రెడ్డి 14వ ర్యాంక్, డి.శ్రీహర్ష 15వ ర్యాంక్, బి.ప్రసన్న 17వ ర్యాంక్, ఎం.ఆరాధ్య 17వ ర్యాంక్ సాధించారని పేర్కొన్నారు.మొత్తం 41 ర్యాంకులలో 14 మంది జయ స్కూల్ విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని అన్నారు.ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు.తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కలకోవ గ్రామశాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### ముగ్గుల పోటీలనుప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులు మునగాల మాజీ సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ



**మునగాల జనవరి 14 ప్రజా జ్యోతి**

మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో బి.ఆర్.ఎస్.పార్టీ కలకోవ గ్రామశాఖఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ ముగ్గుల పోరీలను టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మునగాల సొసైటీ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మరియు బిఆర్ఎస్ పార్టీ మహిళా గ్రామ శాఖసభ్యులు కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఇట్టి పోటీలలో 480 మంది మహిళలు ఇట్టి పోటీలలో పాల్గొనటం జరిగింది. వీరులో గెలుపొందిన వారికి ఫస్ట్ సెకండ్ థర్డ్ బహుమతులు అందచేసినారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లంకొండ చిన్న వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు. మామిడి సైదమ్మ, తొండల శైలజ,తొండల పద్మ, కాసాని మల్లయ్య సుంకర శ్రీను, పత్తిపాక లక్ష్మీనారాయణ,తొండల లింగయ్య, పనస వీరయ్య, పాతకోట్ల వెంకటేశ్వర్లు, మునగలేటి వీరబాబు, మునగలేటి నాగయ్య,గుండు నాగరాజు, మొక్క బోస్, తొండల నరేష్, పనస శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ..మేకల సతీష్ రెడ్డి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 14(ప్రజాజ్యోతి):రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్,మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్ మేకల సతీష్ రెడ్డి తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తుందన్నారు.పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా, నిస్వార్థంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పలువురు నాయకులు ఆ పార్టీలో చేరారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు,హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు, మునుగోడు నియోజకవర్గ పీఓసీ శివారెడ్డి,సూర్యాపేట నియోజకవర్గం పీఓసీ శివసాయి, మిర్యాలగూడ నియోజకవర్గ పీఓసీ కోట్రా గోవర్ధన్,తుంగతుర్తి నియోజకవర్గం పీఓసీ అశోక్, నాయకులు ఎస్ కె. హుస్సేన్,సైదులు,పొగుల శ్రీను,రవికిషోర్, వెంకట్,లింగ స్వామి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరం మన సంస్కృతి పండుగలను కాపాడుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 14(ప్రజాజ్యోతి):నేటి తరం యువత మన సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో భోగి పండుగ సందర్భంగా భోగి మంటల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా అందరి ఇళ్లల్లో శుభాలు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు వూర గాయత్రి,గుడిపూడి వెంకటేశ్వరరావు,కందిమల్ల మధుసూదన్,పుట్ట వెంకన్న,బోనగిరి ప్రేమ్ కుమార్,శ్యామ్,లక్ష్మి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**భువనగిరి,రూరల్ జనవరి 13**

(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామంలో,ఫ్రెండ్స్,యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి,మంటలను వెలిగించి గ్రామస్థులు చిన్నలు పెద్దలు ఘనంగా సంక్రాంతి సంబరాలను చేసుకున్నారు . ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు,రావుల నాగరాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ,అంటేనే ఇది పూర్తిగా గ్రామీణ పండుగ అని గ్రామంలో ముగ్గులు పోటీలను ఏర్పాటు చేసుకుని ఆనందో త్సాహాలతో జరుపుకునే సంతోషకరమైన పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల కొండల్ రెడ్డి,వళ్ళందస్ పరమేష్,నకిరేకంటి జనార్దన్ పిన్నం ఉప్పలయ్య,రావుల మహిపాల్,విగ్నేష్ ఉపేందర్ రాజ శేఖర్ శ్రీను,నర్సింహ నరేష్ మెడబోయిన రాజు పాల్గొన్నారు.



# సి ఎం ఆర్ చెక్కుల పంపిణీ.

**నాగారం జనవరి 14 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి లు బుధవారం సి ఎం ఆర్ చెక్కుల పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూపాయలు సీరంశెట్టి ప్రభావతి కర్ణయ్య 60000 వి. రమేష్ 24000 సొప్ప లింగమల్లు16000 రూపాయల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న ఉప సర్పంచ్ వల్లాల భాను ప్రకాష్ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల వెంకన్న కన్నెబోయిన మహేష్ భాషామల్ల బాబు రావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్టు

## అక్రమ అరెస్టును ఖండిస్తున్నా టీయూడబ్ల్యూజే

## ఎన్ టివి జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్ లను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్



**నల్గొండ జనవరి 14 (ప్రజా జ్యోతి)**

ఎన్ టివి జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్ లను అర్థ రాత్రి అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని టీయూడబ్ల్యూ జే పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ సందర్భంగా టి యూ డబ్ల్యూ జె అధ్యక్షులు అల్లం నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులు గానీ, ఆ వార్త సంస్థ గాని నిరాధారమైన, అసత్య వార్త కథనాలు రాస్తే ఆ విషయంలో ఖండన కోరుకోవచ్చు అప్పటికీ వారు స్పందించకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ, ఇలా అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వారిని అరెస్టు చేయడం సరైంది కాదు. ఈ ముగ్గురూ జర్నలిజంలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులు. వీరి అరెస్టును తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. ఇదే సమయంలో జర్నలిస్టులకు సంఘం తరపున ఒక సూచన కూడా చేస్తున్నాము. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారుల విషయంలో నిరాధారమైన వార్తలను ప్రసారం గాని, ప్రచురించవద్దని, ఆధారాలు ఉంటేనే వార్తలు వేయాలని, ముఖ్యశీగా ఎవరి వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వార్త కథనాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా మీడియా సంస్థలదే. ఏది ఏమైనా జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం అర్ధరాత్రి పూట తీవ్రవాదుల అరెస్టు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. వెంటనే ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆస్కాని మారుతీ సాగర్, ప్రధాన కార్యదర్శి టి యూ డబ్ల్యూ జె ,విష్ణు వర్ధన్ రెడ్డి, అధ్యక్షుడు, టి ఈ ఎమ్ జె యూ,ఎ.రమణ కుమార్, ప్రధాన కార్యదర్శి,టి ఈ ఎమ్ జె యూ, మరియు వివిధ సంస్థల మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపాలిటీ ఎన్నికలపై బిఆర్ఎస్ శంఖారావం


## గోదాదేవి కల్యాణోత్సవంలో బొల్లం మల్లయ్య యాదవ్ సంకేతాలు

**కోదాడ టౌన్, జనవరి 14 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని కె ఎల్ ఆర్ కాలనీలో ధనుర్మాసం సందర్భంగా నిర్వహించిన గోదాదేవి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ సీనియర్ నేత బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాసం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన



మాసమని, ఈ మాసంలో నిర్వహించే పూజలు ప్రజలకు శాంతి, సుభిక్షం చేకూర్చుతాయని తెలిపారు. దేవాలయాలు ప్రజలను ఐక్యత వైపు నడిపించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో మమేకమై మాట్లాడుతూ, రాబోయే కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని మరింత



బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ప్రతి వార్డులో పార్టీని పటిష్టం చేయడం, బూత్ స్థాయి వరకు కమిటీలను క్రియాశీలం చేయడం, ప్రజలతో నేరుగా అనుసంధానం కావడమే ప్రధాన వ్యూహమని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు వంటి మౌలిక సమస్యలను ఎన్నికల అజెండాగా తీసుకొని, బిఆర్ఎస్ అభివృద్ధి పాలనను ప్రజలకు మరింత దగ్గర చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే తమ బలమని, కోదాడ పట్టణ అభివృద్ధే లక్ష్యంగా సమిష్టి పోరాటానికి బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# పోలీసుల ఔదార్యం..!

## మతిస్థిమితం లేని వ్యక్తి కి దుస్తులు అందించి, సపర్యలు

మిర్యాలగూడ, జనవరి 14,( ప్రజాజ్యోతి ): ఖాకీ కరుకు గుండెల మాటున.. విధి నిర్వహణతో పాటు మానవత్వం ఉంటుందని నిరూపించారు వాడపల్లి పోలీసులు. దామరచర్ల మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా మతిస్థిమితం లేక చిరిగిన బట్టలతో,పెరిగిన జుట్టుతో తిరుగుతున్న గుర్తుతెలియని





వ్యక్తి పరిస్థితి గమనించిన కానిస్టేబుల్ గుంజ గోపాలకృష్ణ, ధీరావత్ కిషన్ నాయక్ లు భోగి పర్వదినం బుధవారం నాడు అతన్ని చేరదీసి, క్షురకర్మలు చేయించి, దగ్గరుండి స్నానం చేయించి, తమ సొంత డబ్బులతో నూతన వస్త్రాలు కొనుగోలు చేసి, అతనికి తొడిగారు. పండగ పర్వదినం కావడంతో కడుపునిండా అతనికి భోజనం ఏర్పాట్లు చేయించారు. పోలీసులు చూపిన మానవత్వానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాటి వ్యక్తుల పట్ల మానవత్వం చూపటం వారిని చూసి నేర్చుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక భోగి పండ్ల వేడుక

కోదాడ టౌన్, జనవరి 14(ప్రజా జ్యోతి):

కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పట్టణంలోని కోదండ రామాలయంలో తల్లిదండ్రులు పిల్లలను తీసుకువచ్చి కోలాటాల నృత్యాలతో సందడిగా ఆడి పాడారు. వేద పండితులు భోగిపండ్ల విశిష్టతను పిల్లలకు, తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం చిన్నారిపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తమ స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో పండుగలు, పర్వదినాల విశిష్టత భావి తరాలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం చిన్నారులకు పతంగులను పంపిణి చేశారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు చారుగాండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, యాదవ్ సుధాకర్, వెంపటి వెంకటరమణ, రంగారావు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ఉద్యోగులు తమవంతు సహకరించాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, జనవరి 14,( ప్రజాజ్యోతి ):**

జన్మనిచ్చిన తల్లిదండ్రులతోపాటు, పుట్టి పెరిగిన ఊరు అభివృద్ధి కోసం ఉద్యోగులు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని సీత్యాతండా లో సర్పంచ్ రవి నాయక్ ఆధ్వర్యంలో వివిధ హొదాలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించే నిధులతో పాటు ఉద్యోగులు తమ వంతు ఆర్థిక చేయూత సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బంజారా భాషలో ఆత్మీయంగా పిలుచుకునే వావి వరుసలు, మానవ సంబంధాలపై పిల్లలకు నేర్పిస్తూ రానున్న తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు.పాశ్చత్యా సంస్కృతికి అలవాటు పడుతున్న నేటితరం టెక్నాలజీ మాయలో పడి మానవ సంబంధాలకు బంధు వర్గాలకు దూరమవుతున్నారని అది భవిష్యత్ తరానికి చాలా ప్రమాదకరమని అన్నారు. దీని నుండి మన పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామానికి చెందిన ఉద్యోగస్తులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్నను కలిసిన పల్లెర్ల వెంకన్న

**మోత్కూర్ జనవరి 14 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్నను మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, వ్యాపారవేత్త పల్లెర్ల వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమలగిరికి వచ్చిన ఏపూరి సోమన్నను ఆయన కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సంక్రాంతి సందడి.. పోటీలతో కళకళ

## రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



చింతలపాలెం జనవరి 14 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీలకు విశేష స్పందన లభించింది. మండల స్థాయి సాయి ముగ్గుల పోటీలు, స్లో బైక్ రేస్, తాడు లాగుట పోటీలలో యువతీయువకులు, మహిళలు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ సంస్కృతి, కళలను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పాల్గొన్న పోటీదారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో రంగురంగుల ముగ్గులు అందరి చూపును ఆకట్టుకున్నాయి. సంప్రదాయ బొమ్మలు, పల్లె సంస్కృతిని ప్రతిబింబించే డిజైన్లతో మహిళలు తమ కళా నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా ఫిడ్జ్ ను అందమైన ముగ్గుతో చింతలపాలెం కు చెందిన సునీత గెలుచుకోగా, రెండో బహుమతి వాషింగ్ మెషిన్ ను ఉస్తేల పద్మ సొంతం చేసుకున్నారు. అలాగే యువత కోసం నిర్వహించిన స్లో బైక్ రేస్ పోటీల్లో పాల్గొన్న వారు ఎంతో ఉత్సాహంగా పోటీపడ్డారు. తాడు లాగుట పోటీల్లో యువకులు విడివిడిగా జట్లుగా పాల్గొని పోటీలను ఆసక్తికరంగా మలిచారు. ఈ పోటీలను చూసేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. గ్రామీణ క్రీడలు, సంప్రదాయ కళలకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని వారు కోరారు.



# కుమ్మర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## కుమ్మర కులస్తులందరూ ఐక్యతతో రాజకీయాల్లో రాణించాలి

## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం

## ఫిబ్రవరి 02 తేదీన మునుగోడు నియోజకవర్గం, 28 గ్రామాల సర్వసభ్య సమావేశం కరపత్రం విడుదల.....

**నల్గొండ జనవరి 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టీ ఆర్ కె ఎస్) నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో కుమ్మరి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం క్యాలెండర్ నిర్మాణ కమిటీ సభ్యులు నిమ్మనగోటి శ్యామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు కంభంపాటి సత్యనారాయణ, ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ అధ్యక్షుడు నడికుడ జయంతి రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కుమ్మర్ల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను కుమ్మర్ల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. నల్గొండ జిల్లా కుమ్మర కులస్తులందరూ ఐక్యతతో రాజకీయాల్లో రాణించాలని అన్నారు. అనంతరం నల్గొండ జిల్లా కన్వీనర్ రదరపు బిక్షపతి, కో కన్వీనర్ గంగాధర వెంకటేశ్వర్లు, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ సిలువేరు సత్తయ్య ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలో సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 2న జరగనున్న మునుగోడు నియోజకవర్గం 28 గ్రామాలకు సర్వసభ్య సమావేశం కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు. మునుగోడు నియోజకవర్గ కుమ్మరులందరూ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, బొడ్డుపల్లి రమేష్, చిట్టిమల్ల దశరథ, కంచర్ల రాము, నిదానంపల్లి వెంకటస్వామి, బత్తుల కృష్ణయ్య, కంభంపాటి సతీష్, ఆరూరి బాల నరసయ్య, చిట్టిమల్ల ఆంజనేయులు, జిల్లా యువత విభాగం అధ్యక్షుడు ఏరుకొండ హరి, ఏరుకొండ రవితేజ, ఏరుకొండ నాగరాజు, సాగర్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిజాల వెంకన్న, కంభంపాటి భూపాల్, కంభంపాటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.





# మోత్కూర్‌లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం -- పోతాయిగడ్డ రోడ్డుపక్కన బోరు మీటర్ ప్రమాదకర స్థితిలో

మోత్కూరు జనవరి 14 (ప్రజాజ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్ర పరిధిలోని పోతాయిగడ్డ లో రోడ్డుపక్కన ఏర్పాటు చేసిన బోరు విద్యుత్ మీటర్ నెలల తరబడి అదే ప్రమాదకర స్థితిలో ఉండిపోయింది. సంబంధిత విద్యుత్ అధికారులు ఈ విషయాన్ని గమనించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. వర్షాకాలంలో లేదా రాకపోకల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని మున్సిపల్ కేంద్రంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో 12 మంది డాక్యుమెంట్ రైటర్ల మోసం....

**పోలీస్ స్టేషన్‌లో భారీ భూవ్యవహార ఆర్థిక మోసంలో ఏడుగురిపై కేసు నమోదు....**

**మరో ఐదుగురు వ్యక్తులపై విచారణ కొనసాగింపు....**

రాజాపేట, జనవరి 14, (ప్రజా జ్యోతి)

రాజాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో భూవ్యవహారాలకు సంబంధించి భారీ స్థాయిలో జరిగిన ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు రాజాపేట పీఎస్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసుకు సంబంధించిన ఫిర్యాదును రాజాపేట మండల తహసీల్దార్ వల్లపు ప్రదీప్ పోలీసులకు అందజేశారు. వివరాల ప్రకారం, పరిశీలనలో, పలు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం చెల్లించాల్సిన పూర్తి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు ప్రభుత్వ ఖజానాకు జమ కాలేదని గుర్తించారు. ప్రాథమిక విచారణలో భూమి యజమానులు పూర్తి మొత్తాన్ని చెల్లించినప్పటికీ, ప్రభుత్వ ట్రెజరీకి మాత్రం తక్కువ మొత్తం మాత్రమే జమ చేసి, మిగిలిన డబ్బును సంబంధిత వ్యక్తులు దుర్వినియోగం చేసినట్లు తేలింది.ఈ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన చలాన్లను పరిశీలించగా, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా నకిలీ చలాన్ రసీదులు సృష్టించినట్లు వెల్లడైంది. ఆ నకిలీ రసీదుల్లో పూర్తి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించినట్లు చూపించగా, ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం చాలా తక్కువ మొత్తం మాత్రమే నమోదై ఉంది. ఈ విధంగా నకిలీ చలాన్లను చూపించి ప్రభుత్వ అధికారులను మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.పరిశీలనలో మొత్తం రూ.62,36,099/- (అరవై రెండు లక్షల ముప్పై ఆరు వేల తొంభై తొమ్మిది రూపాయలు) ప్రభుత్వానికి నష్టం జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనలో మొత్తం 323 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు (స్లాట్లు) మోసపూరితమైనవిగా గుర్తించబడినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితులు జెల్లా పాండు -- బేగంపేట గ్రామం (175 స్లాట్లు), జెల్లా పావని (95 స్లాట్లు), నారా భాను -- యాదగిరిగుట్ట (18 స్లాట్లు) పసునూరి బస్వరాజ్ -- గౌరాయిపల్లి (17 స్లాట్లు), జి. శ్రీనాథ్ -- బొందుగుల గ్రామం (13 స్లాట్లు), దాసరి శ్రీకాంత్ -- కొలనుపాక (3 స్లాట్లు) రీయాన్ష్ (2 స్లాట్లు) కాగా వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారం ముందస్తు ప్రణాళికతో, సంఘటితంగా చేసిన ఆర్థిక మోసంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరో ఐదుగురు వ్యక్తులు అయిన అశోక్, హరికృష్ణ పవన్ కుమార్, సలీం, మహేష్ లపై విచారణ కొనసాగుతున్నట్లు రెవెన్యూ అధికారులు చెప్పారు.

# కంఠమమహేశ్వర గుడిని శుభ్రపరిచిన బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

**నూతనకల్, జనవరి 14 ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవం కంఠమమహేశ్వర స్వామి ఆలయాన్ని బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ ఆద్వర్యం ఆలయం పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ మేరకు యూత్ సభ్యులు మాట్లాడుతూ.. గత 13 ఏళ్లు గ్రామంలో కంఠమమహేశ్వరుని పండగను నిర్వహిచినట్టు తెలిపారు.. ఇంతకాలం ఆలయ ప్రాంగణం నిర్లక్ష్యానికి గురై, పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపించే స్థితికి చేరుకుందని, ఈ దుస్థితిని చూసి బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ ఆద్వర్యంలో పిచ్చిమొక్కలతో నిండిపోయిన గుడి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచినట్టు వారు వెల్లడించారు. ఎలాగైనా కంఠంమ మహేశ్వరుడి పండుగను తిరిగి వెలుగులోకి తీసుకురావాలని సంకల్పిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ మేరకు జేసీబీ సహాయంతో విస్తృత శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పెరిగిన మొక్కలను తొలగించి, ఆలయ పరిసరాలను మళ్లీ పూర్వవైభవం తీసుకు రావడం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఇది కేవలం శుభ్రపరిచే కార్యక్రమం మాత్రమే కాదని, పదమూడు ఏళ్లు నిద్రలోకి జారిపోయిన సంప్రదాయానికి మళ్లీ ఊపిరి పోసే ప్రయత్న అని తెలిపారు.. కంఠంమమహేశ్వరుడి కృపతో చిల్పకుంట్ల గ్రామంలో త్వరలోనే



మళ్లీ పండుగ కళకళలాడాలని, గౌడ కులస్థులంత ఐక్యతతో ముందుకు వచ్చి పండగను నిర్వహించుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తొట్ల సుధాకర్, తొట్ల దయాకర్, నామాల చైతన్య, నామాల శ్రీధర్, నామాల శ్రీకాంత్, బిక్కి పరమేష్, బిక్కి రమేష్ (టీచర్), పులుసు మల్లేష్, పులుసు సుధాకర్, పులుసు మహేష్, బిక్కి రమేష్, బిక్కి వెంకన్న, కారపోతుల వెంకటనారాయణ, తొట్ల ఉప్పలయ్య, తొట్ల అనిల్, చిల్పకుంట్ల గౌడ సంఘం కార్యదర్శి బిక్కి రవి, బిక్కి ప్రవీణ్, బిక్కి మల్లేష్, గుండగాని రమేష్, పులుసు లింగమల్లయ్య, నామాల సత్తయ్య, పులుసు మహేష్, జలగం గోపాల్, బోలగాని ఉప్పలయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడల్లో యువత పాల్గొనాలి: మల్లు నాగార్జున్ రెడ్డి

నూతనకల్, జనవరి 14 ప్రజాజ్యోతి:

సంక్రాంతి పండగ సంబరాలు గ్రామాల్లో కోలాహలాన్ని నింపుతున్నాయి.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో క్రీడలు ఆకట్టుకుంటున్నాయి.. నూతన పాలకవర్గం ఉత్సాహభరితంగా క్రీడలను నిర్వహించారు.. అందులో భాగంగానా మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహించారు.. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆద్వర్యం క్రీడా పోటీలను నిర్వహించారు.. బుధవారం ఎస్ఎఫ్ఐ జెండాను గ్రామశాఖ కార్యదర్శి బత్తుల సునీల్ ఆవిష్కరించగా.. డీవైఎఫ్ఐ జెండాను కూసు రాంబాబు ఆవిష్కరించారు.. గ్రామ సర్పంచ్ అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య ఆద్వర్యంలో నిర్వహించే ఈ క్రీడామహోత్సవానికి ముఖ్యఅతిధిగా సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని, సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.. ప్రస్తుత హైటెక్ యుగంలో ప్రజలు పూర్తిగా ఇంటర్నెట్ లో మమేకమై మానసిక ఒత్తిడితో కుమిలిపోతున్నారని, అలాంటి సందర్భాల్లోనే నేటి యువత గ్రామీణ ప్రాంతాలలో లౌకిక, ప్రజాస్వామ్య, స్వభావంతో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని గ్రామంలో పూర్తిగా సోదర భావాన్ని పెంపొందించుకొని జన్మనిచ్చిన గ్రామంపై సుదూర ప్రాంతంలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు సైతం గ్రామంపై ప్రేమ అభిమానాలు పెరుగుతాయని అన్నారు. ప్రస్తుతం యువత




మాదకద్రవ్యాలు, గంజాయి, మద్యం సేవించుకుంటూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా పండగ సమయంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ క్రీడలలో పాల్గొనాలని ఆయన సూచించారు. ప్రశాంత వాతావరణంలో సోదర భావంతో క్రీడలు నిర్వహించుకోవాలని సూచించారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓటమిని కూడా సంతోషంగా స్వీకరించాలని సూచించారు. అందులో భాగంగానే గ్రామంలో మహిళలను సౌతం ఉత్సాహపరిచే విధంగా పలుచోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించారని, వాటిలో గెలుపొందిన వారికి కూడా బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సీపీఐఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, గ్రామ ఉపసర్పంచ్ సామ సురేందర్ రెడ్డి, వార్డు నెంబర్లు ఎల్లావుల నరేష్, సీపీఐఎం గ్రామ శాఖ కార్యదర్శిలు కూసు సైదులు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల తిరుమలేష్, బొజా విజయ్, మాజీ ఎంపీటీసీలు తొట్ల పద్మ అచ్చయ్య, పంతం లింగయ్య, నాయకులు బత్తుల సందీప్, శ్రీకాంత్, కూసు బాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి మేడారం చాల్లూరు జాతరకు ఏర్పాట్లు పూర్తి...

**రాజాపేట జనవరి 14 ప్రభాతవార్త:**

రాజాపేట మండలంలోని చల్లూరు యాదాద్రి మేడారం జాతరకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సర్పంచ్ భీమ గాని రూప బాల నరసయ్య బుధవారం తెలిపారు. జనవరి 27వ తేదీ నుండి జరగబోయే సమ్మక్క సారలమ్మల జాతరకు ముస్తాబు చేసినట్లు తెలిపారు. జాతర ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమాలు, నీటి వసతి, విద్యుత్ వసతి ఇతర పనుల కొరకు గ్రామ పాలకవర్గము, ఉత్సవ కమిటీతో చర్చించినట్లు తెలిపారు. యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మల ఉత్సవాలకు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని సమ్మక్క సారలమ్మల కృపకు పాత్రులు కాగలరని కోరినారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొంత సుధాకర్,వార్డు మెంబర్లు బడే రాజు గణపురం శ్రీకాంత్,కమిటీ సభ్యులు గంగు పాపిరెడ్డి అర్కల బుచ్చిరెడ్డి బింగి శ్రీనివాస్ మునిగడప కనకయ్య చెట్కూరి గౌరయ్య వుచ్చంతల భూపాల్ భీమ గాని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల వేతనాల్లో 30 శాతం వరకు కోతపై అసహనం....

**మదర్ డైరీ నష్టాల్లో ఆడంబరాలు అవసరమా? -- ఖర్చుల నియంత్రణపై పాడి రైతుల చర్చ**

**రాజాపేట, జనవరి 14, (ప్రజా జ్యోతి)**

మదర్ డైరీలో కష్టపడి పని చేస్తూ లాభాల బాటలో నడిపించిన ఉద్యోగులకు వేతనాల్లో 30% కోత విధించేందుకు సిద్ధమైన నష్టాలకు కారకులైన పాలకవర్గం ఖర్చులు తగ్గించుకుంటే బాగుంటుందని పాడి రైతులు పాల సొసైటీ చైర్మన్లు భావిస్తున్నారు. “ప్రస్తుత చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తన జీతాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడం, అధికార వాహనాన్ని ఉపయోగించకుండా స్వంత వాహనంతోనే విధులు నిర్వహించడం నిజంగా అభినందనీయం. ఇదే స్ఫూర్తితో సంస్థలోని ఇతర ఉన్నతాధికారులు కూడా ముందుకు రావాలని పాడి రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా మేనేజింగ్ డైరెక్టర్ అధికార వాహనాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నారన్న చర్చ రైతుల్లో జరుగుతోంది. నష్టాల్లో ఉన్న సంస్థను దృష్టిలో పెట్టుకుని, ఆ వాహనాన్ని కూడా తొలగించి ఖర్చులు తగ్గిస్తే మదర్ డైరీకి మేలు జరుగుతుందని రైతులు, అధ్యక్షులు అభిప్రాయ పడుతున్నారు. అంతే కాకుండా, మదర్ డైరీ ప్రభుత్వ విభాగం కాకపోయినా వాహనాలపై ‘ప్రభుత్వ వాహనం’ అని బోర్డు పెట్టుకోవడం, దానిపై సైరన్ ఏర్పాటు చేసి వినియోగించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది ప్రజల్లో తప్పుదోవ పట్టించే భావనను కలిగించడమే కాకుండా సంస్థ ప్రతిష్ఠకూ భంగం కలిగించే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. ఇదే సందర్భంలో, సంస్థ నష్టాల్లో ఉన్న దృష్ట్యా మేనేజింగ్ డైరెక్టర్ కూడా అధికార వాహనానికి బదులుగా తన స్వంత వాహనాన్ని వినియోగించి, అవసరమైతే పెట్రోల్ ఖర్చులను మాత్రమే సంస్థ నుంచి పొందితే మరింత ఆదా సాధ్యమవుతుందని పాడి రైతులు, అధ్యక్షులు పరస్పరం చర్చించుకుంటున్నారు. చైర్మన్ చూపిన ఆదర్శాన్ని సంస్థ అంతటా అమలు చేసి, అవసరం లేని వాహనాలు, బోర్డులు, సైరన్లు తొలగించి ఖర్చులను కట్టడి చేస్తే మదర్ డైరీ భవిష్యత్తుకు మేలు జరుగుతుందని చర్చించుకుంటున్నారు.” మ్యాక్స్ సొసైటీ ప్రకారం పాలకులు నడుచుకుంటే ఇలాంటి కష్టాలు నష్టాలు రాకపోవునని పలువురు భావిస్తున్నారు.

# పుత్తగూడెం సర్పంచ్ రాంజీ 200 గాలిపటాలు పంపిణీ

**రాజపేట జనవరి 14 (ప్రజా జ్యోతి**

)రాజపేట మండలం పుట్టగూడెం తండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు 200 గాలిపటాలు, దారాలు రాంజీ నాయక్ చౌహాన్ బుధవారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి సెకను తీరిక లేకుండా ఇంటర్నెట్ తో పోటీపడుతూ కనీసం తమ పిల్లలకు తగిన సమయంలో ఇవ్వడం లేదని,పిల్లలు కూడా చదువుకై ఎక్కడెక్కడో హస్టల్లో ఉంటారని,



పండుగ వేదిక చేసుకొని పిల్లలతో కొంతా సమయం ఇస్తే వాళ్ళకి కుండా ఎంతో మధురమైన అనుభూతి కలుగుతుందన్నారు. అలాగే పిల్లలకు ప్రత్యేక జాగ్రత్తలు, చైనా మంజ, కరెంట్ వైర్లకు వున్న పతంగిలు తీయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పిల్లలు పాల్గొని ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

# జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

**రైతుల శ్రమకు గౌరవం తెలిపే పండుగ సంక్రాంతి**

**ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి**

**నల్గొండ డి సి సి అధ్యక్షులు పున్న కైలాష్ నేత**

**నల్గొండ జనవరి 14 (ప్రజా జ్యోతి)**

భోగి ,సంక్రాంతి పండుగ వేళ నల్గొండ జిల్లా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని భోగి మంటలతో చెడును దూరం చేస్తూ కొత్త వెలుగులు నింపాలని ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని నల్గొండ డి సి సి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు. ఆయన మాట్లాడుతూ.. భోగి, సంక్రాంతి పండుగ రైతుల శ్రమకు గౌరవం తెలిపే ఈ పండుగ అందరికీ శుభప్రదంగా ఉండాలని జిల్లా ప్రజలందరికీ భోగి,సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్..

**నూతనకల్.. జనవరి 14 ప్రజా జ్యోతి :**



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు ఎర్ర పహాడ్ సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ బుధవారం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాలలో సిరి సంపదలను, సుఖసంతోషాలను తీసుకురావాలని, ప్రజలందరి జీవితం ఆనందాల హరివిల్లు కావాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ధన ధాన్యాలతో ఆయురారోగ్యాలను కలిగి ఉండేలా భగవంతుడు వరాన్ని ప్రసాదించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# గణేష్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ.

**నూతనకల్..జనవరి 14 ప్రజా జ్యోతి:**

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు అని గణేష్ యూత్ సభ్యులు అన్నారు. బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తోపాటు చింతకింది బజారు లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండపల్లి సాగర్ యాదగిరి పొన్నం శ్రీను వీరమల్ల



వెంకన్న శ్రీను నెల్లుట్ల మహేష్ బత్తిని మురళి ఇరుగు మధు బండపల్లి చంద్రు భయ గణేష్ తాళ్ల పెల్లి వెంకన్న బండపల్లి జలంధర్ గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పడిపోయిన టమోటా ధరలు

**మదనపల్లె మార్కెట్‌లో కిలో 25కే విక్రయం**

**మదనపల్లె,**

మదనపల్లెలో కిలో టమోటా రూ.25కు పడిపోయాయి. మంగళ వారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు 90 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే వచ్చాయి. వాటిలో పది కిలోల మొదటి రకం టమోటాలు రూ.250, రెండో రకం రూ.230, మూడో రకం రూ.200లతో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేశారని మార్కెట్ సెక్రటరీ జగదీష్ తెలిపారు. పదిరోజుల క్రితం కిలో టమోట రూ.50 పలుకగా, వారం రోజులుగా రేట్లు రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పతనం కావడంతో కనీసం పంటలు వేసేందుకు ఖర్చు చేసిన పెట్టుబడి కూడా రావడం లేదని, ధరలు ఇలాగే కొనసాగితే వ్యవసాయం చేయకుండా మానేయడమే మేలని రైతులు అంటున్నారు. మార్కెట్ యార్డులో ధరలు పతనం కాగా బహిరంగ మార్కెట్‌లో మాత్రం టమోటా ధరలు అకాశాన్నంటు తుండడంతో వినియోగదారులు బేంబేలెత్తుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో మొదటి రకం కిలో టమోటా రూ.50 పలుకుతుండడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఈ ధర మరింత ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ ధరలవల్ల పంట పండించే రైతు తీవ్రంగా నష్టపోతుండగా వ్యాపారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు బాట ధర కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి కోరుతున్నారు.

# అమెరికాలో చేరేది లేదు

**గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్**

**కోపెన్‌హాగెన్,**

అమెరికాలో స్వాధీనంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులపై గ్రీన్‌ల్యాండ్ స్పందించింది. తాము అమెరికాలో చేరబోమని, డెన్మార్క్ యూనియన్‌లోనే ఉంటామని గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, తమ దేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు అమెరికా బెదిరింపులకు దిగుతోందని మండిపడ్డారు. అమెరికానా, డెన్మార్కా ఎంపిక చేసుకోమంటే.. తాము డెన్మార్క్‌నే ఎంపిక చేసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్‌లో భాగమని జెన్స్ ఫ్రెడరిక్ పేర్కొన్నారు. కోపెన్‌హాగన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డానిష్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్‌సన్ కూడా ఈ సమావేశంలో పాల్గన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్క్ రూబియోలతో డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ విదేశాంగ మంత్రులు బుధవారం జరగనున్న ఉన్నత స్థాయి చర్చలకు ముందు ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గ్రీన్‌ల్యాండ్‌పై బెదిరింపులను తగ్గించడం, దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడం ఈ చర్చల లక్ష్యమని పేర్కొన్నారు.